بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْکَرِيْمِ وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

**హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఖుత్బా జుమా సారాంశము - బైతుల్ ఫుతూహ్ - లండన్**

దివి: 11.04.2014 నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్ తరపున

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరము హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

నేడు అనగా 11 ఏప్రిల్ 1900 తేదీన బహిర్గతమైన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక అద్భుత సంకేతమును ప్రస్తావింతును. అది అల్లాహ్ ప్రత్యేక సహాయముతో అరబ్బీ బాషలో వారి ద్వారా వెలువడిన ఒక గొప్ప ప్రసంగము. ఇది దైవవాణితో వెలువడిన ప్రసంగమైనందుకు దాని పేరు **'ఖుత్బా ఇల్హామియ్య'** అని పెట్టబడెను. ఈ దైవవాణి ప్రసంగమును, దృశ్యమును సుమారు 200 మంది విని, చూచిరి. నేడు జుమా అయినందున ఈ రోజుతో సంబంధమున్న హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఈ అద్భుత సంకేతమును ప్రస్తావించవలెనని నాకొకరు సూచించెను. పుస్తక రూపములో ముద్రితమైన దైవవాణి ప్రసంగము తెలిసినను దాని చరిత్ర, కారణము, వ్యాసము తెలియని కొందరు అహ్మదీయులున్నారు. కొందరికి దైవవాణి ప్రసంగము ఏమిటో తెలియదను విషయముతో నేను ఆశ్చర్యానికి లోనైతిని. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సహాయములో అల్లాహ్ చూపించిన ఈ గొప్ప సంకేతములు మన విశ్వాసమును శక్తివంతము చేయును. అహ్మదియ్య వ్యతిరేకుల నోరు మూయించు అంశమును, వారి సత్య నిదర్శనము మనకందించును. ప్రత్యేకంగా ఈ దైవవాణి ప్రసంగము గొప్ప సంకేతములలో ఒకటి. అది పెద్ద పెద్ద పండితుల నోరు మూయించెను. నేను చెప్పినట్లు దీని సంక్షిప్త చరిత్ర, కారణమును ప్రస్తావింతును. మనవారిని ఎలా ప్రభావితము చేసెనో, వారేమి ఊహించిరి. ఇతరుల స్పందన, ఈ ప్రసంగములోని పలు చిన్న వ్యాఖ్యములను కూడ తెలిపెదను.

ఈ దైవవాణి పూర్తి పాఠాన్ని చదివితేనే దాని వాస్తవికత, గొప్పదనము తెలియును. అయినను చదువుటకు నేను ఎన్నుకొనిన పలు వ్యాఖ్యములతో కూడ దాని గొప్పదనము, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం స్థానము తెలియును. విడిగా పుస్తక రూపములో ముద్రితమైనందున 'తజ్కిర'లో దీనిని చేర్చలేదు కావచ్చును. కాని ఈ విషయములో నాకు కొన్ని అధికారములు గలవు. కావున ఇక ముందు ఏ భాషలోనైనా ఎప్పుడు 'తజ్కిర' ప్రచురించినా సంబంధిత శాఖ నన్ను సంప్రదించవలెను. దీని కారణము ఇట్లు గలదు.

అరఫాత్ రోజు అనగా పెద్ద పండుగకు ఒక రోజు ముందు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక ఉత్తరము ద్వారా హజ్రత్ మౌలానా నూరుద్దీన్ గారికి ఇట్లు తెలిపిరి. "నేను నేటి పగలు, రాత్రిలోని కొంత భాగము నా, నా మిత్రుల కొరకు దుఆ చేయుటలో గడుపుటకు తలచితిని. కనుక దుఆ చేయునప్పుడు నాకు గుర్తుండేటట్లు ఇక్కడున్న మిత్రుల పట్టిక నివాసము (చిరునామా) తో వ్రాసి నాకు పంపుము. ఆదేశానుసారము మిత్రుల ఒక పట్టిక వ్రాసి హుజూర్‌కు పంపబడెను. నేటి పగలు, రాత్రి కొంత భాగము దుఆ చేయుదునని అల్లాహ్‌తో వాగ్దానము చేసినందున వాగ్దానములో తాత్సారము జరగకూడదనే నేను పోవుచున్నానని మగ్రిబ్, ఇషా ప్రార్థనల తర్వాత అనిరి. వారిట్లని వెళ్ళిపోయి దుఆలో నిమగ్నమైరి. రెండవ రోజు మౌల్వి అబ్దుల్ కరీమ్

గారు లోపలికి వెళ్ళి ప్రసంగించవలసిందిగా ప్రత్యేకంగా మనవి చేసిరి. అప్పుడు హుజూర్ ఇట్లనిరి. అల్లాహ్‌యే ఆజ్ఞాపించెను. సమూహములో కొన్ని అరబ్బీ వ్యాఖ్యములు చదవవలెనని రాత్రి దైవవాణి అందెను. నేను వేరే సమూహమని భావించితిని. ఇదే అనగా పండుగ సమూహమే కావచ్చును.

నివేదికలో ఈ విషయములు కూడ గలవు. హజ్రత్ అఖ్దస్ ప్రసంగమునకు సిద్ధమైనప్పుడు దగ్గర కూర్చొని ఈ ప్రసంగమును వ్రాయవలసినదిగా హజ్రత్ మౌల్వి అబ్దుల్ కరీమ్, హజ్రత్ మౌల్వి నూరుద్దీన్ గార్లని ఆదేశించిరి. వీరిరువురు సిద్ధము కాగానే హుజూర్ **"యా ఇబాదల్లాహ్"** (ఓ అల్లాహ్ దాసులారా!) అను పదముతో అరబీ ప్రసంగము ప్రారంభించిరి. ప్రసంగము మధ్యలో హుజూర్ ఇట్లు కూడ అనిరి. "ఇప్పుడు వ్రాసుకొనుము. పదములు దాటి పోవును." అనగా వెంట వెంటనే వ్రాయుము. ఏదైనా పదము అర్థము కానిచో ఇప్పుడే అడుగుము. హజ్రత్ అఖ్దస్ ప్రసంగము చదివి కూర్చున్నప్పుడు అధికుల మనవి వలన మౌలానా అబ్దుల్ కరీం గారు అనువాదము వినిపించుటకు నిలబడిరి. వారు అనువాదము వినిపించే ముందు హజ్రత్ అఖ్దస్ ఇట్లనిరి. నిన్న అరఫ పగలు, పండుగ రాత్రి నేను చేసిన దుఆల ఆమోదనమునకు ఈ ప్రసంగము ఒక చిహ్నము. అరబ్బీ భాషలో నేను అనర్గలంగా ప్రసంగము చేసినచో ఆ దుఆలన్ని ఆమోదించబడినట్లే. అల్‌హందులిల్లాహ్ ఆ దుఆలన్ని అల్లాహ్ వాగ్దానము మేరకు ఆమోదించబడినవి. ఆ తర్వాత ఉర్దులో అనువాదము మొదలయ్యెను. ఇంకా మౌల్వి అబ్దుల్ కరీమ్ గారు అనువాదము వినిపించుచుండగానే హజ్రత్ అఖ్దస్ అలైహిస్సలాం కట్టలు తెంచుకున్న ఉద్రేకముతో కృతజ్ఞతా సాష్టాంగము చేసిరి. హుజూర్‌తో పాటు సభికులందరు కృతజ్ఞతా సాష్టాంగము చేసిరి. సాష్టాంగము తార్వత హుజూర్ ఇట్లనిరి. నేనిప్పుడే ఎరుపు రంగులో **"ముబారక్"** (శుభము) అను పదమును వ్రాసినట్లు చూచితిని. అనగా ఆమోదమునకు ఇదొక చిహ్నము.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ ఖుత్బా ఒక అద్భుత విద్యా సంకేతము అయినందున ఈ ఖుత్బా గురించి మరి కొన్ని విషయాలు అహ్మదియ్య చరిత్రలో గలవు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దీని విశిష్టత వలన దీనిని కంఠస్థము చేయాలని తన సేవకులను ప్రోత్సహించిరి. ఈ ఆజ్ఞ పాలనలో సూఫీ గులాం ముహమ్మద్, హజ్రత్ మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్, ముఫ్తి ముహమ్మద్ సాదిఖ్, మౌల్వి ముహమ్మద్ అలి గార్లతో పాటు ఇంకొందరు అనుచరులు కంఠస్థము చేసిరి. చివరి ఇద్దరు అనుచరులు మస్జిద్ ముబారక్ పైన మఘ్రిబ్ ఇషా ప్రార్థనల మధ్య హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సమావేశములో నోటికి వినిపించిరి. సాహిత్యమును అతిగా ఇష్టపడే హజ్రత్ మౌల్వి అబ్దుల్ కరీం గారు ఈ ఖుత్బాను ఎంతో ఇష్టపడిరి. తరచు దానిని వినిపించేవారు. దాని పలు వచనములపై ఉద్రేకములో వచ్చేవారు. ఇంత గొప్ప స్థాయి విద్యావేత్త ఈ అద్భుత వచనము వలన ఉద్రేకము పొందడం సహజమే కాని ఆశ్చర్యకర విషయమేమనగా ఈ ప్రసంగమును వినిన పిల్లలు కూడ ఎంతో ప్రభావితమైరి. 12 సం॥ల కంటే చిన్న పిల్లలు ఖాదియాన్ వీధులలో అదే రోజు సూర్యాస్తమయం కంటే ముందే ఈ ఖుత్బాలోని పలు వచనములను చదువుతూ తిరిగుట ఒక అసాధారణమైన విషయము. ఈ ప్రసంగము 19 ఆగస్టు 1901 తేదీన ప్రచురితమైనది. హుజూర్ చాలా జాగ్రత్తతో లేఖకుని ద్వారా వ్రాయించిరి. స్వయాన ఫార్సీ, ఉర్దులో అనువాదము కూడ చేసిరి. గుణింతాలు తామే వ్రాసిరి. ఖుత్బా ఇల్హామియ్య పుస్తకములో మొదటి అధ్యాయముగా 38వ పుటలో అసలు ఖుత్బా ముగియును. తదుపరి భాగము సాధారణ రచన. దానిని హుజూర్ తర్వాత చేర్చిరి. మొత్తము పుస్తకము పేరు **ఖుత్బా ఇల్హామియ్య** అని పెట్టబడెను.

అనగా మొదటి భాగము అసలు ఖుత్బా ఇల్హామియ్య. ఈ పుస్తకము ప్రచురితమైన తర్వాత పెద్ద పెద్ద

అరబ్బులు దీని నిరుపమాణ భాష, గొప్ప వాస్తవాలు, జ్ఞానములను చదివి ఆశ్చర్యచకితులైరి. ముహమ్మదీయ మసీహ్ ఈ విజ్ఞాన సంకేతము వంటిది పవిత్ర ఖురాన్ తర్వాత లభించదను విషయము సత్యము. ఈ దైవవాణి ప్రసంగము గురించి హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శుభ కలముతో వ్రాయబడిన రెండు స్వప్నములు గలవు. ఇవి తజ్కిరలో ప్రస్తావించబడినవి.

19 ఏప్రిల్ 1900 తేదీన **మియా అబ్దుల్లాహ్ సనోరి** గారి ఈ స్వప్నము వ్రాయబడెను. మియా అబ్దుల్లాహ్ సనోరి ఇట్లు తెలిపిరి. మున్షి కీ॥శే॥ గులాం ఖాదిర్ సనోర్ గారిక్కడికి వచ్చిరి. ఈ సమావేశము గురించి తెలుపమని నేను అడిగితిని. వారిట్లనిరి. పైన చాలా కోలాహలం గలదు. (పై స్థితులను వారు స్వప్నములో వివరించిరి)

ఈ స్వప్నము **సయ్యద్ అమీర్ అలీ షాహ్** గారి స్వప్నముతో పోలియున్నది. అరబి ఖుత్బా చదువబడుచున్న సమయములోనే వారిట్లు చూచిరి. గౌ॥ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, హ|జ్రత్ ఈసా అలైహిస్సలాం, హ|జ్రత్ మూసా అలైహిస్సలాం, హ|జ్రత్ ఖిజర్ కూడ సమావేశములో ఉపస్థితులై ఈ ఖుత్బాను వినుచుండిరి. ఈ స్వప్నము ఖుత్బా చదువబడుచున్నప్పుడే వచ్చెను. అప్పుడే వారికి పరోక్షముగా తెలిసిపోయెను.

**పలు అనుచరుల స్పందనలు ఇట్లు గలవు.**

**హ|జ్రత్ హాఫిజ్ అబ్దుల్ అలీ** గారిట్లు తెలిపిరి. ఖుత్బా ఇల్హామియ్య సందర్భమున నేనుంటిని. హుజూర్ స్వరము అప్పుడు మారి యుండెను. సియాల్కోట్ జిల్లా వాసుడొకడు సయ్యద్ ముల్హిమ్ (వీరికి కూడ దైవవాణి అందేది. వీరు అహ్మదీయులు) నా ప్రక్కన కోర్చొని వుండిరి. దేవదూతలు కూడ వినుటకు వచ్చియుండిరని అతడు చెప్పెను.

**హ|జ్రత్ మియా అమీరుద్దీన్** గారిట్లు తెలిపిరి. ఖుత్బా ఇల్హామియ్య వినిపించిన తర్వాత దారిలో పోవుచుండగా హ|జ్రత్ గారిట్లనిరి. నేను ఒక వ్యాఖ్యము చదివిన తర్వాత రెండవ వ్యాఖ్యము ఏముండునో నాకు తెలిసేది కాదు. వ్రాసి యుండి నా ముందు కనిపించినదే చదివేవాడిని. హుజూర్ నిదానంగా చాలా నెమ్మదిగా చదువుచుండిరి.

హ|జ్రత్ మౌల్వి అబ్దుల్లాహ్ బటాల్వి గారిట్లు తెలిపిరి. అరబ్ నుండి వచ్చి చాలా రోజుల వరకు ఖాదియాన్‌లో పరిశోధన కొరకు **సయ్యద్ అబ్దుల్ హై అరబ్** యుండిరి. హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేయు సంఘటన వారు నాకిట్లు తెలిపిరి. హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గొప్ప సాహిత్యముతో కూడిన రచనలను చదివి ఇవి అల్లాహ్ సహాయము లేనిదే వ్రాయడం సాధ్యము కాదని అంతర్గతంగా ఒప్పుకొంటిని. కాని స్వయాన హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచన అని నేను నమ్మలేకుండిని. హ|జ్రత్ మౌల్వి నూరుద్దీన్ గారు, ఇతర పండితులు కూడ నాకు నమ్మకము కలిగించుటకు సాక్ష్యములిచ్చేవారు. కాని నా అనుమానము దూరము కాలేదు. ఇది నిజముగనే హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచన అనుటకు, ఇతరుల సహాయము ఇందులో లేదనుటకు నేను సాక్ష్యాలు సేకరించుచుంటిని. నేను అరబ్బిలో పలు ఉత్తరములు హ|జ్రత్ అఖ్దస్ గారికి వ్రాసి అరబ్బిలోనే సమాధానము పొందేవాడిని. తర్వాత వాటి వ్యాఖ్యములను, హుజూర్ గారి ఇతర రచనములను కలిపి చూసినప్పుడు ఒకేలా అనిపించినా కొంచెం తేడా మాత్రము కనిపించేది. అందుకు నాకిట్లు సమాధానమివబడేది. ఉత్తరములకు సమాధానముగా వ్రాయబడిన ఇది హ|జ్రత్ అఖ్దస్ సాధారణ వ్యాఖ్యము. ఇందులో అద్భుతము, అల్లాహ్ ప్రత్యేక సహాయము లేదు. కాని అరబ్బి రచనలు ఒక సవాలుగా హ|జ్రత్ గారు

వ్రాసినందున అల్లాహ్ అభీష్టము, ఆజ్ఞ మేరకు అతని ప్రత్యేక సహకారముతో వ్రాయబడును. అందుకే అవి వేరే వుండుట సహజము. లేనిచో సాధారణ, అల్లాహ్ సహాయములో ఎలాంటి తేడా కనిపించదు.

నేను ఖాదియాన్‌లో ఈ విషయమును చేధించుటకు, అల్లాహ్ ప్రత్యేక సమయమున స్వయాన చూచుటకు యుంటిని. ఈ క్రమంలోనే ఖుత్బా ఇల్హామియ్య సమయము వచ్చెను. ఎలా ఆ వ్యక్తి ఎవరి సహాయము లేకుండానే అందరి ముందు బహిరంగముగా ఇటువంటి అనుభవపూర్వక సాహిత్య వచనమును వినిపించుచున్నాడో నేను నా కన్నులతో ఈ ఖుత్బా ఇల్హామియ్య, మహిమగల వచనమును చూచితిని. నా చెవులతో వింటిని. కనుక ఈ ఖుత్బా వినిన తర్వాత సందేహము దూరమైనందున బైఅత్ చేసితిని.

నేను చెప్పినట్లు ఈ ఖుత్బాలోని పలు వ్యాఖ్యములను ప్రస్తావింతును. వీటితో దీని అద్భుతము తెలియును. పూర్తిగా చదివితేను వాస్తవము తెలియును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లు తెలిపిరి.

**ایھاالناس انی انا المسیح المحمدی.وانی انا احمد المھدی وان ربی معی الی یوم لجدی من یوم مھدی.وانی اعطیت ضراما اکالا.وماء زلالاوانا کوکب یمانی.ووابل روحانی.ایذائی سنان مذرب.ودعائی دواء مجرب.اِری قوما جلالا.وقوما اخرین جلالا.وبیدی حربة ابیدبھا عادات الظلم والذنوب.وفی الاخری شربة اعیدبھا حیات القلوب**

ఓ ప్రజలారా! నేను ముహమ్మదీయ పరంపరలోని మసీహ్‌ని. నేను అహ్మద్ మహ్దీని. నా పోషకుడు నిజముగా నాతోనే వున్నాడు. అంతము చేయు అగ్ని, తియ్యని నీరు నాకు లభించెను. నేను కుడివైపు నక్షత్రమును. ఆధ్యాత్మిక వర్షమును. నన్ను బాధించుట కొచ్చగా నున్న బల్లెము. నా దుఆ అనుభవపూరిత ఔషధము. ఒక జాతకి నేను ప్రకోపము చూపగా మరో జాతికి మధురము చూపెదను. దౌర్జన్యము, పాపపు అలవాట్లను అంతము చేయుటకు నా చేతిలో ఖడ్గము గలదు. హృదయాలను మరల జీవింపచేయుటకు రెండవ చేతిలో పాయసము గలదు.

**ایھاالناس قوموالله زرافات وفرادی ثم اتقواالله وفکروا کالذی ما بخل وما عادی الیس ھذاالوقت وقت رحم الله علی العباد ووقت دفع الشروتدارک عطش الاکباد.الیس سیل الشر قد بلغ انتھاه.وذیل الجھل طول ارجاه.وفسدالملک کلهٔ وشکر ابلیس جھلاه.فاشکرواالله الذی تذکرکم وتذکر دینکم وما اضاعه. وعصم حرثکم وزرعکم ولعاعه.وانزل المطر واکمل ابضاعه.وبعث مسیحه لدفع الضیر.ومھدیه لافاضات الخیر.وادخلکم فی زمان امامکم بعد زمان الغیر.**

ఓ ప్రజలారా! అల్లాహ్ కొరకు మీరందరు కలిసి లేదా విడి విడిగా లోభితనము, శత్రుత్వము చేయని వాని వలె గ్రహించుము. అల్లాహ్ దాసులను కనికరించు, పాపము దూరము చేయు, వర్షము కురిపించి దాహమును తీర్చు కాలము ఇది కాదా. పాపపు వరద అంతిమ దశకు చేరలేదా! మూర్ఖత్వము వ్యాపించలేదా! దేశము పీడనములో లేదా! షైతాన్ మూర్ఖులకు కృతజ్ఞత తెలుపలేదా! అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుము. అతడు మిమ్ములను,

మీ ధర్మమును గుర్తు చేసెను. మీరు నాటిన దానిని, మీ పంటను వినాశనము నుండి రక్షించి, వర్షము కురిపించి, అవసరములను తీర్చెను. నష్ట నివారణ కొరకు మసీహ్‌ని, ప్రయోజనము, హితం కొరకు మహ్దీని పంపెను. ఇతర కాలముల తర్వాత ఇమామ్ కాలములో మిమ్ములను ప్రవేశంపజేసెను.

మరల వారిట్లనిరి.

**وانی علی مقام الختم من الولای. کما کان سیدی المصطفی علی مقام الختم من النبوة. وانه خاتم الانبیاء. وانا خاتم الاولیاء. لاولی بعدی. الاالذی هو منی وعلی عهدی. وانی ارسلت من ربی بکل قوة وبرکة و عزة. وان قدمی هذه علی منارة ختم علیها کل رفعة. فاتوقواالله ایها الفتیان. واعرفونی واطیعونی ولا تموتوابالعصیان. وقد قرب الزمان وحان ان تسئل کل نفس وتدان.**

మన నాయకులు ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వమును ముగించినట్లే నేను దైవ మిత్రుత్వ పరంపరను ముగించు వాడను. వారు ఖాతముల్ అన్బియా కాగా నేను ఖాతముల్ అవ్‌లియాను. నాలో నుండి, నా ప్రతిజ్ఞపై నిలిచిన వాడు తప్ప ఇక మరెవడు దైవ మిత్రుడు కాలేడు. నేను నా అల్లాహ్ ద్వారా పూర్తి శక్తి, శుభము, గౌరవముతో పంపబడితిని. ప్రతి ఎత్తు అంతమగు గోపురంపై నా పాదము గలదు. కనుక అల్లాహ్‌తో భయపడుము. పురుషులారా! నన్ను గుర్తించుము. అవిధేయత వహించకుము. అవిధేయతపై మరణించకుము. ప్రతి ప్రాణము తన కర్మల గురించి ప్రశ్నించబడు, ప్రతిఫలమివ్వబడు సమయమాసన్నమైనది.

ఇది ఆ గొప్ప సంకేతము. ఇవి అద్భుత పదములు.. అల్లాహ్ ఆజ్ఞ, వాణితో ప్రపంచానికి వారిచ్చిన ఆహ్వానమిది. ఈ సంకేతము 11 ఏప్రిల్ 1900 తేదీన బహిర్గతమయ్యెను. నేటి వరకు ఈ సంకేతము ప్రకాశించుచున్నది. నేటి వరకు ఎంత పెద్ద సాహిత్యకారుడైనా, అరబ్బుడైనా దీనికి పోటీగా రాలేకపోయెను. వారి నోట వెలువడిన ఇది అల్లాహ్ వచనమైనందున ఎట్లు దీనికి పోటీ రాగలరు. దైవ అవతారుని సందేశమును గ్రహించుటకు అల్లామ్ ప్రపంచానికి, ప్రత్యేకంగా అరబ్ ముస్లిములకు వివేకము, ధైర్యము కలిగించుగాక! ముస్లిం సమాజమును నేడు మరల ఒకే తాటిపై చేర్చుటకు ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ నిజమైన సేవకునికి వారు సహాయకులుగా మారును గాక! మన బాధ్యతలను నిర్వర్తించు అనుగ్రహము అల్లాహ్ మనకు కూడ కలిగించు గాక! (ఆమీన్)